# భావుకతను గేలి చేయడం పేరడీ!
# పేరడీ శాస్త్రి పేరుగన్న జరుక్‌శాస్త్రి
# జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి



ఆయన కతడే! అతనికి మాటల గారడీకి ఎరకాని రచయితలు లేరు. ఆయన్ను రచయిత అందమా? కవి అందామా? పండితుడందామా? సాహితీ పరిశోధకుడందామా?– వేనికీ, దేనికీ కొరకపడని కలం ఆయనిదే! కొలతకందని సాహిత్యమూ ఆయనిదే! పెద్ద పెద్ద కవుల సాహిత్యంలో సాన్నిహిత్యం పెంచుకున్నదీ ఆయనే!

వ్రాయడం ఇతరుల స్ఫూర్తికి శ్రేయో దాయకంగా ఉండాలి. వారెంతటి ఎటువంటి దుస్సహ పదాలు దొర్లించినా వాటిని సూటిగా, సూటిపోటి మాటల ధాటితో దాడి చేయాలి. అలాటి కవి 'తెనాలి రామలింగ కవిని 'వికటకవి' అన్నారు. ఇప్పుడలాంటి వ్యంగ్య ప్రకటిత కవిని 'పేరడీకవి' యన్నారు.– యనిన యీ పేరడీ కవినే జరుక్‌శాస్త్రి యన్నారు. జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రికది సంక్షిప్తనామం. సంక్షోభిత నామంగా కూడా పేర్కొనవచ్చు. చేతికిందకు వస్తే చేతి దెబ్బ, కాలి క్రిందకు వస్తే కాలిదెబ్బ అన్నట్లు – ప్రసిద్ధ రచయితలు రాయప్రోలు సుబ్బారావు, విశ్వనాథ సత్యనారాయణ, దేవులపల్లి కృష్ణశాస్త్రి, నాయని సుబ్బారావు, వేంకట పార్వతీశ కవులు, అడవి బాపిరాజు, నండూరి సుబ్బారావు, శ్రీశ్రీ, మల్లంపల్లి సోమశేఖర శర్మ– ఆదిగా గల ఉద్దండ మహోద్దండు లెవర్నీ జరుక్‌శాస్త్రి విడిచిపెట్టలేదు.

మహారచయితల మనోధర్మంలోని గుణాల్ని గుణదోషాల్ని పదాల తాల్యాన్నీ, పదలయ శబ్దాలంకారాన్ని, కల అహంకారాన్ని తూర్పారపెట్టిన ఘనుడు జరుక్‌శాస్త్రి! రాయప్రోలువారి కవితనునుకుంటాను పేరడీ వ్రాస్తూ

**ఆకులు చెట్టుల కుందును**
**ఆకులు చక్రాల కుందు నాహార్యముగా**
**ఏకులు వడికిన నూలగు**
**మేకలలో వన్నెలెన్నో మేదిని సఖుడా.**
**చీమలు మెల్లిగనడచును**
**దోమలు సంగీత ధోరణి నుండును**
**సాయజయాసలు శోభా**
**సీమలంటున్నారు ఋషులు శ్రేయోగురువులే**

–మరొకచోట

**నీచే గీయంబడుగదే**
**ప్రణయగాణిక్య భ్రూత్రైక్షణా**
**వీచున్ కప్పని పచ్చి నీ యెడద**
**సంపెంగలు గుభాళింపులై**
**ప్రాచేతస్కుల ఘూర్ణమాన విరహ**
**కావ్యత్తుభృతూల్కలశ్రీ**
**వీచివీధికలందు గీసెనటవే**
**ప్రేయశ్శివో హమ్మతీ–**

– అన్నారు ఆ పదాల అర్థాలు జరుక్ గారికే తెలియాలి!

జరుక్‌శాస్త్రి 'పేరడీ'లో ఢీకొన్నాడని ఆయన సామాన్య కవిగా నెంచకండి. మంచి పదరసరమ్య, పదవిసుర్లు, కొన్ని పదకొసర్లను నెతింగినవాడు. కవికుండే దార్శనికత ఆయనలో ఉంది. కవికుండే నిరంకుశత్వమూ, స్వేచ్ఛా, ఆయనకే ఉందని అనడానికి జరుక్ శాస్త్రి నిరంకుశుడు కాదు.

పద్యం రాస్తే విశ్వనాథే వ్రాయాలి గద్యం రాస్తే గుడిపాటి వెంకటాచలం వ్రాయాలి. గేయం వ్రాయాలంటే శ్రీశ్రీ అని ఘట్టిగా నొక్కి నొక్కి వకాల్తా పుచ్చుకున్నట్లు వక్కాణించి చెప్పిన జరుక్‌శాస్త్రిగారే వారిపై పేరడీలు వ్రాసాడు.

సున్నపుగానుగలో పడిన రాయిలాగ వారి భావశిలల్ని పిండిచేసేవాడు. 'కాలం' అనే కంఠహారంలో రోజులను రోజులు రాజింప చేసుకుంటాయ్. అదొక స్వప్నకాలపు క్షణికమే! జరుక్‌శాస్త్రి పేరడీలు జీవితాంతమూ జ్ఞాపకం ఉంటాయ్.

సుప్రసిద్ధ నవలా రచయిత, చిత్రకారుడూ గేయకారుడైన అడవి బాపిరాజుగారిపై ఓ మాటల మూటల పేరడీ వ్రాస్తూ–

**తెలిసీ తెలియని ఏ అపస్మార దశనొ**
**బయలుదేరిన చిత్తజల్లు**
**ఆపులోకేను! నీ ఊపు ముసురు**
**పట్టపగ్గాలు లేని టైఫ్యూను హోరు**
**నన్ను పట్టుకుని నిలవేసి కదిపి కదిపి**
**ఉతికి ఝాడించి ఆరేసి మడిచినావు**
**ప్రేయసీ కాళ్ళివాడెట్టి పుండుమాను**
**వేళవిషమాధురుల నన్నుపేల్చినావు**
**గడియకోమాట గడియకో నీటుగోటు**
**పట్టి చలచిత్తమే నీది ప్రేమదేవి**

–భావకవిత్వానికి ప్రకృతిని కృతిగా జోడించి వ్రాసే దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు కూడా జరుక్‌శాస్త్రి పేరడీ కెర అయ్యారు.

**పిచ్చిగా నీ పేరుపిలుచుటెగాని**
**గుచ్చు ఎడందలో గుబగుబేలేదు**
**మధురముగ నీ మాట మరచుటెగాని**
**అధరోష్ఠమంటే ఆశ లేనేలేదు**
**మంజులముగా కూత మార్చుటేకాని**
**సంజె లోపలి దివ్వె చక్కచేయను లేదు**
**ప్రభువుగా నినుగూర్చి ప్రశ్నించుటేగానీ**
**వయసులోపలి లజ్జ ప్రబలిపోలేదు**

–అంటూ చెప్పడమా, దెప్పడమా– అన్నది అంతుబట్టదు.

**మరందునందునే కందుగ–**
**మధురమే ఒక పెద్దమాట కాబోలు**
**మధురమే ఒక పెద్ద మంజులము కాబోలు**
**మధురమే ఒక పెద్ద మార్దవము కాబోలు**
**మధురమే ఒక పెద్ద మామిడి కాబోలు**
**మధురమే ఒక పెద్ద మానిసి కాబోలు**
**– ఇలా యెన్ని 'బోలు'లో చెబుతూ**
**కాలమే పసిపాప కను విప్పిన యుషస్సు**
**కలగా కలవరించి వెలుగుగా పులకించి**
**ఇరులకదుపొరసి నే తెరచి వాలిననాడె**
**మిసిమి వన్నెల మేన మసి జాలిగా నయ్యో**
**తొలి వియోగిని నేనె**
**తొలిప్రేయసి నేనె**
**ఆనాటి కీనాటి కేను నా దాసనే**
**–ఎన్నండీ! ఎన్ని ప్రాసలయండీ! ఏంపేరడండీ!**
**విరహమేగా విశ్వము బేలకార్చిచ్చుగా**
**నుసిగా పలకరించి పసిమిగా పులకరించి**
**... తులసి మొక్కను నేనే**
**... తురక వేపను వేనే**
**ఆనాటి కీనాటికి నేను మృత్కణ యేను**
**హోరు ఖోరులు రేగి నీ రంధ్ర భయదమై**
**కారు మొయిళ్ళుగా గాటంపు కొసరంగా**
**తులసి మొక్కను నేనె**
**తురక వేపను నేనె**

–జరుక్‌శాస్త్రి అంటారు.

ఇలా ఎన్ని పద, పాద, గద్య, హృద్య సద్య పదాలో జరుకుశాస్త్రి నుండి వెలువడ్డాయ్.

ఇంతకూ జరుక్‌శాస్త్రి యెవరు?

1915 సం॥ములో జన్మించారు. కృష్ణాజిల్లా చిట్టిగూడూరులో సంస్కృత కళాశాలలో చదివారు. భాషా ప్రవీణులయ్యారు. బందరులోని ముట్నూరి కృష్ణారావు గారి కృష్ణాపత్రిక దర్బారులో ఎందరెందరో సాహితీ స్రష్టల రచనా విన్యాసాన్ని విన్నారు. ఆకళింపు చేసుకున్నారు. అమేయమూ, అమోఘమైన జ్ఞాపకశక్తి శాస్త్రిగారికున్నది. రేడియో రచయితగా వృత్తి నిర్వహణ చేసారు. కంకంటి పాపరాజు గురించి రేడియో ప్రసంగం చేసారు. ముప్పై రేడియో నాటకాలు వ్రాసారు. నేను 'ఆంధ్రపత్రిక'లో పనిచేస్తుండగా జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రిగారొచ్చారు. జరుక్‌శాస్త్రి అంటే వీరేనా–యని ఓ 'లుక్' చూసాను. ఓ చిన్న 'టాక్' చేసాను. వారిని గురించి 'టూకీ'గా వ్రాసిన సారాంశాన్ని చదివి– నాలా ఓ నిమిషం మీరు ఆనందించండి. (సమయం వచ్చినపుడు మరలా వివరించెదను సుమండీ.) ●

# విధి భగవానుడూ! విశ్వశక్తి ప్రకృతిమాత! ఆలయం నిర్మించిన చింతా ప్రభాకరరావు

అందాల కోనసీమలో, పచ్చనిపైరుల మధ్య, చల్లనివీచికలు వీస్తూంటే కొబ్బరి చెట్లు నాగపడగల్లా ఊగుతుంటాయ్. అన్నిచోట్లా తెల్లగా, చామనచాయగా ఊగే కెరటాలు గల గోదావరి వశిష్టపాయ ఉవ్వెత్తు నీలికెరటాలతో నింగిని చుంబిస్తూం టుంది. నేల చిలకాకు పట్టుచీర కట్టుకుని ఉంటుంది. నరనారీనద హృదయ నేత్రులను అక్కడే చూడవచ్చు.

గోదారీ గట్టుందీ! గట్టుమీద చెట్టుందీ! హోయ్ హోయ్ అనే పాడుకుంటూ పరవశించే అచ్చోట మకిలి హృదయముల్లేని మలికిపురమునందు నేతచీరకు బంగారుజరీ అంచు ఉన్నట్టుగ విధి భగవానునికీ– ప్రకృతిమాతకూ ఓ దేవాలయం నిర్మింపబడింది.

ఎవరికీ తట్టని ఊహ– ఎవరికీ కలుగని వ్యూహతో ఓ ఆలయం నిర్మింపబడింది. విధి భగవానుడూ! ప్రకృతీమాత ఆలయాంతర విగ్రహాలు! మనలో భక్తినిగ్రహాలను పెంచే ఆ విగ్రహరూపాలు దర్శిస్తూంటే మనలోని పగలూ వగలూ పటాపంచలమవుతాయి.

విశేషమేమంటే– కృష్ణానదీతీరంలో శ్రీకాకు ళాంధ్ర దేవుడు ఆయనంతట ఆయన వెలిసాడు. వశిష్ట గోదావరీ తీరాన విధిదేవుడు చింతా ప్రభాకర రావు సంకల్పంతో వెలిసాడు.

చింతాప్రభాకరరావు సంకల్పములన్నీ వింత గానే ఉంటాయ్. ఊహకందని విషయాలు కూడా సంకెళ్ళు త్రెంచుకుని చింతావారి కెరుకవుతాయి. అందరూ విధి విలాసమెలా ఉందో అంటారు. ఆ 'విధి విలాసా'న్ని ఆయన స్వంతం చేసుకున్నారు. పదమూడు సంవత్సరములుగా 'విధి విలాసము'ను కరతలామలకం చేసుకుని ఓ మానసపత్రికను నడుపుతున్నారు. ఆ 'విధి విలాసమే' ఓ 'విధి' భగవానుని ఆలయమందిర నెలవు అయింది. ఆ ఆలయప్రాంగణంలో ఉండే ఓ తులసి దళమును తీసుకుని వెళ్లి– మీ కోరికను భగవానునికి సమర్పించండి. అవశ్యం మీ కోరిక నెర వేరుతుందని ధీమాగా చెబుతారు చింతా ప్రభాకరరావు. ఆయనకే చింతలు లేవు. ఉండే చింతనల్లా విధి భగవానుణ్ణి విశ్వమత భగవానునిగా చేయాలన్న ధృఢసంకల్పమే ఆయన అంతరంగమున బలీ కృతమై ఉన్నది.

తూర్పుగోదావరి జిల్లా వశిష్ట గోదావరి తీర సఖినేటిపల్లి మండలంలో ఓ చేనేత కార్మికుని యింటపుట్టిన ప్రభాకరరావు విధి భగవానుని మందిరము నిర్మించేంతటి శక్తిమంతుడౌతాడా–యని ఎవరైనా అడగవచ్చు. పడుగుపేకలుగా ఉండే దారాన్నుపయోగించి గొప్ప వస్త్రా లను నేసే నేత యెంతటి గొప్పవాడో తెలియదా?

ఆయన ఆ వశిష్టాతీరం నుంచీ విశాఖపట్నం వెళ్లి, పదమూడేళ్ల క్రింతం 'విధివిలాసం' పత్రికను ప్రారంభించారు. విశాఖపట్టణంలో ఉంటూనే తనజన నివాసమైన సుందర ప్రకృతిలో 'ప్రకృతీమాత– విధిభగవాన్'ల ఆలయం నిర్మించడం, వారిరువురి ఆకృతిల్నీ సుందర సుమనోజ్ఞంగా, పూరీ జనార్ధనక్షేత్రంలోని విగ్రహాలులా మలచడం మనమెంతో గొప్పగా తలంచాలి.

**విధికో విలాసం**

అనుకోని అవాంతరాలు ఏర్పడినప్పుడు ఊహించని ఉపద్రవాలు సంభ వించినప్పుడు 'అంతా విధి లిఖితం, విధి వక్రించింది' అని మనసును సరిపెట్టుకుంటారు అందరూ! 'అది తప్పు.. విధిని చెడ్డ సమయాల్లోనే గుర్తు చేసుకోవటం పొరపాటు. విధి అంటే విశ్వాన్నంతటినీ నడిపించే మహాశక్తి... విధి విలాసం అనేది అన్ని సమయాల్లోనూ పనిచేస్తుంటుందంటున్న చింతా ప్రభాకరరావు విధికి ఓ మందిరాన్ని నిర్మించారు.

'విధి అనేది విద్యుత్తులాంటిది. వెలిగే లైట్లు, తిరిగే పంకాలు, విద్యుత్తుకు వివిధ రూపాలు. అవి పనిచేస్తున్నప్పుడే కరెంటు ఉంది. లేకుంటే పోతుంది. అంటాం. అలాగే విధికి కూడా ఒక రూపం ఉంటే విధి చేసే, విచిత్రాల గురించి జనం ఆలోచిస్తారు. ఆయన్నే దేవుడిగా చేసి ఒక మందిర నిర్మాణం చేశాను' అంటున్నారు చింతా ప్రభాకరరావు. పెద్ద ప్రచారమేదీ పోటెత్తలేదు గనుక విధికో దేవాలయం ఉన్న వింత, ఎవరి దృష్టికీ ఇంకా రాలేదు. దేవాలయమంటే పెద్ద గుడిగోపురమేం కాదు. రెండస్తుల్లో ఉన్న తెల్లని భవనం. పైన విశ్వశక్తిప్రకృతిమాత, విధి భగవానుల విగ్రహాలు. క్రింది భాగంలో కేవలం ప్రకృతి విగ్రహం కనిపిస్తాయి. ఆ ప్రాంగణంలోనే ఉన్న రెండు తులసిదళాలను అర్పించి దర్శనం చేసుకుని ఎనిమిది నిమిషాలు ధ్యానిస్తే చాలంటారు. మరుక్షణంలో ఏం జరుగు తుందో చెప్పలేం. ఆ మాయంతా విధి విలాసమే. సృష్టి సమస్తం విధి అధీనం. విధిని మించిన శక్తి ఏముంది. 'విధి విలాసం' అనే మాస పత్రికను నడుపుతున్నప్పుడే విధి కొక గుడి నిర్మించాలనెడి ఆలోచన కలిగింది. ఆచరణలో పెట్టడానికి పదేళ్లు పట్టింది.



అరిష్టాల నివారణకు అష్ట ఆలోచనలు కలిగాయ్

1. శరీర ఆరోగ్యం కోసం శ్రమించాలి. 2. పరస్త్రీలపట్ల సోదరీభావంతో మెలగాలి. 3. మన జీవితానికి సరిపడినంతే సంపాదించాలి. 4. సంతృప్తిని హృదయంలో నింపాలి. 5. సర్వకాల సర్వావస్థలలోనూ నీతికి నిలబడాలి – నిందకు భయపడాలి. నిజాయితీని పాటించాలి. 6. కుటుంబంలోనే స్వర్గాన్ని సృష్టించుకోవాలి. 7. సౌమ్యతను, సౌజన్యాన్ని పొరుగువారికి పంచాలి. 8. సత్యధర్మాన్ని పాటించాలి. ఈ ఎనిమిదే విధి సూత్రాలు. వీటిని పాటిస్తున్నా 1. దుఃఖం, 2. ద్వేషం, 3. దగా, 4. దారిద్ర్యం. 5. స్వార్థపరత్వం 6. సోమరితనం 7. సంక్షోభం 8. క్షుద్రత్వం వంటి మనిషి నడవడికను పరీక్షిస్తూనే ఉంటాయి. వాటినుంచి రక్షించేది విధి దేవుడే, 'పగ – దగాలకు మూలమైన రజస్తమో గుణాలను అదుపుచేసుకుంటే వినయ వివేకాలతో కూడిన సద్వర్తనా సమాజాన్ని నెలకొల్పవచ్చనేది నా నమ్మకం అంటున్నారీయన. 1. ధంబం 2. దురూహ, 3 దురాగ్రహం 4 దురాశ, 5. దుష్కర్మ, 6. దుర్వ్యాపారం 7. దుర్మార్గం 8. దురలవాట్లు– ఈ ఎనిమిదింటికీ, దూరంగా మెలిగే ప్రతివారూ విధి అనుగ్రహానికి పాత్రులే! ఏ ప్రాంతంలో ఉన్నా, ఎనిమిది రూపాయాలు ముడుపుకట్టుకుంటే చాలని కూడా చెబుతున్న ఈ వ్యక్తిని 'ఇంతకీ ఎనిమిది ప్రాముఖ్యమేమిటి' అని అడిగిచూడండి. 'మొదలూ తుదీ లేని ఎనిమిది అంకె అంటే విధికి ఇష్టం. అందుకే ఎనిమిదికంత ప్రాముఖ్యం అంటున్నారు. విధి మతాన్ని ప్రపంచ పరివ్యాప్తం చెయ్యాలని కంకణం కట్టుకున్న ఈ సామాన్యుడి 'కల' నెరవేరుతుంది? అంతా విధి లిఖితం. ●

**ప్రపంచంలోని గొప్పవాడు తెలుగువాడు. ప్రపంచంలోని గొప్ప భాష తెలుగు.**



# శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు



86

## పద్నాలుగవ అధ్యాయము - గుణత్రయ విభాగయోగము

**26. మాంచయోఽ వ్యభిచారేణ భక్తి యోగేన సేవతే**
**స గుణాన్సమతీత్యైతా న్బ్రహ్మభూయాయ కల్పతే.**

**వ్యాఖ్య :-** త్రిగుణముల కవ్వల - పరమాత్మకలడు. త్రిగుణమును దాటినచో భగవత్ప్రాప్తిసిద్ధించును. కాని వానిని దాటుటెట్లు; ఎంతయో విచారణ, మనోనిగ్రహము, సంయమము దాని కవసరము. కాని భక్తియొక్క సహాయమున్నచో ఈ జ్ఞానస్థితి సులభముగ లభింపగలదు. కనుకనే గీతాచార్యులు దాదాపు ప్రతి అధ్యాయమందును, ప్రతియోగమందును, ఈ భక్తిని గూర్చి చెప్పుచున్నారు. ఈ పదునాల్గవ అధ్యాయము అఖండమగు జ్ఞానోపదేశము గావింపబడిన సందర్భమైనప్పటికిని దీని చివరగూడ భక్తియోగముయొక్క ఆవశ్యకతను నిరూపించిరి. అయితే సామాన్యభక్తిచాలదనియు, అచంచల భక్తి, 'అవ్యభిచారిణీభక్తి' అనన్యభక్తి యుండవలయుననియు బోధించిరి. అనగా, దృశ్యవిషయములందు విభజింపబడని ఏకాంతభక్తి అవసరమని భావము. భక్తిమార్గము సర్వులకును చాలా సులభమైనది యగుటచే, అట్టి ఉత్తమభక్తిని ప్రతివారును సంపాదించి తద్ద్వారా భగవత్కృపను, తద్ద్వారా బ్రహ్మజ్ఞానవ్యాప్తిని, దానిచే బ్రహ్మానుభూతిని బడయుటకు అనుకూలముగ నుండును. ఆ విషయమే ఇచట తెలుపబడినది.

బ్రహ్మత్వమును ఎవడు పొందగలడో, మోక్షసిద్ధి యేప్రకారము చేకూరగలదో ఈ శ్లోకమందు చక్కగ నిరూపింపబడినది. అచంచల భక్తికలవాడే మోక్షమునకు (ఆత్మానుభూతికి) అర్హతను సంపాదించగలడని స్పష్టముగ నిచట పేర్కొనబడినది. కావున యోగ్యతయే యిచట ప్రధానముగాని జాతిమతకులవర్ణాశ్రమాదులు కావు.

'అతీత్య' అన్ని చెప్పక 'సమతీత్య' అని చెప్పుటచే నిర్మలభక్తికలవాడు త్రిగుణములను లెస్సగ దాటగలడని తెలియుచున్నది.

'కథం చైతాం స్త్రీన్గుణానతివర్తతే'- 'ఈ గుణములెట్లు దాటబడును? అను అర్జునుని ప్రశ్న కీ శ్లోకము సమాధానమైయున్నది. అచంచల భక్తిచే (జ్ఞానప్రాప్తిని బడసి, తద్ద్వారా) మూడు గుణములను దాటి మనుజుడు బ్రహ్మైక్యమును బడయగల్గుచున్నాడని యిచ్చోట వచింపబడినది. కావున సులభతరమైనట్టి ఈ భక్తియోగము యొక్క సహాయముచే సాధకుడు ఆత్మజ్ఞానమొంది త్రిగుణములను దాటి ముక్తిని శీఘ్రముగ బడయవచ్చును.

**27. బ్రహ్మణో హి ప్రతిష్ఠాఽహ మమృతస్యావ్యయస్య చ**
**శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాన్తికస్య చ**

**వ్యాఖ్య :-** 'అచంచల భక్తితో నన్ను సేవించువాడు త్రిగుణములనుదాటి బ్రహ్మమును బొందు'నని పైశ్లోకమునందు శ్రీకృష్ణమూర్తి తెలియజేసి, తాను వాస్తవముగ నెవరో తన యథార్థస్వరూపమెట్టిదో ఈశ్లోకమున వెనువెంటనే విశదీకరించుచున్నారు. శ్రీకృష్ణుడు సామాన్య మానవుడు కాడు. సాక్షాత్ పరమాత్మయే, పరబ్రహ్మమే. ఆ సత్యమే యిచట తెలియజేయబడినది. అతడు యశోదాతనయుడు మాత్రమే కాదు. నాశనరహితమై, శాశ్వతధర్మస్వరూపమై, నిరతిశయ ఆనందరూపమైనట్టి బ్రహ్మమే తానని శ్రీకృష్ణమూర్తి తెలియజేసిరి. ఇక్కారణమున వారిని అచంచల భక్తితో ధ్యానించువారు భ్రమరకీటకన్యాయమును ననుసరించి వారియందే అనగా బ్రహ్మము నందేలయించి బ్రహ్మస్వరూపులే యగుదురు. ధ్యాత ధ్యేయాకారముగనే పరిణమించును. ఆ పరబ్రహ్మము యొక్క స్వరూపమెట్టిదో ఇచట విశదముగ తెలుపబడినది. అది (1) అమృతము, అవ్యయము - అనగా మరణరహితమైనది, వికారవర్జితమైనది. - పదములద్వారా బ్రహ్మముయొక్క 'సత్' అంశము నిరూపింపబడినది. మఱియు అది (2) శాశ్వత ధర్మస్వరూపము. - ఈ పదముద్వారా బ్రహ్మము యొక్క 'చిత్' అంశము నిరూపింపబడినది. (3) నరితిశయానందరూపము - ఈ పదముద్వారా 'ఆనంద' అంశము నిరూపితమైనది. ఈ ప్రకారముగ సత్, చిత్ ఆనందమగు పరబ్రహ్మమే తానని శ్రీకృష్ణభగవానుడు తెలియజేసిరి. ఉపాసనా సౌలభ్యముకొఱకు ప్రారంభమున శ్రీకృష్ణుని యశోదాతనయుని రూపమును, శ్రీరాముని కౌసల్యాతనయుని రూపమును ధ్యానించినను, వాస్తవముగ వారిరువురును, నిర్గుణ, నిరాకార, సచ్చిదానంద పరబ్రహ్మరూపులేయని ఎప్పటికైనను తెలిసికొనవలసి యుండును. ఈ శ్లోకముచే ద్వైత, విశిష్టాద్వైత, అద్వైతములు మూడిటియొక్క లక్ష్యము యథార్థముగ ఒకటేయగుచున్నదని స్పష్టమగుచున్నది. ఏలయనిన ద్వైత, విశిష్టాద్వైతులే భగవద్రూపమును అర్పించుచున్నారో ఆ రూపము వాస్తవముగ సచ్చిదానందమే అయియున్నది ఇట తేలిపోయిదని. భక్తియోగము, జ్ఞానయోగము ఈ శ్లోకమున పరస్పరము కౌగలించుకొనుచున్నవి. కావున ఇక ఆయా సంప్రదాయములవారు పరస్పరము విమర్శించుకొనక అందఱు ధ్యానించునది ఒకే పరబ్రహ్మమనియే నిశ్చయించి వారి వారి సంస్కారమున కనుగుణ్యమైన ఉపాసనా పద్ధతిని, ధ్యేయాకారమును ఏర్పాటుచేసికొని కట్టకడకు అందఱును ఆ పరబ్రహ్మమునే చేరవచ్చును.

**(తరువాయి వచ్చే సంచికలో)**

రాబడిని పెంచే లక్ష్మీ స్వరూపమైన
ధర రూ. 400/- మాత్రమే
**లక్ష్మీ గవ్వలు**
Lakshmi Gavvalu



లక్ష్మీ గవ్వలు లక్ష్మీ స్వరూపం. ఇందులో లక్ష్మీదేవి నివాసమై ఉంటుందని పురాణాలు ఉద్ఘాటిస్తున్నాయి. ఓ తెల్లని వస్త్రానికి పసుపు పూసి అందులో ఈ లక్ష్మీ గవ్వలను మూటగట్టి ఇంట్లో పెట్టుకుని పూజిస్తే కుటుంబ సభ్యుల మధ్య అభిప్రాయ బేధాలు తొలగి ఒకరికొకరు సహాయ సహకారాన్ని అందించుకుంటూ ఆనందంగా జీవితాన్ని గడుపుతారు. రాబడి పెరుగుతుంది. అనారోగ్యం తొలగుతుంది. వ్యాపార స్థలంలో పెట్టుకుంటే వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. పనివాళ్ళు నుండి మీకు ఎటువంటి ఒత్తిళ్ళుండవు. మీరు కోరిన విధంగా మీపై గౌరవ మర్యాదలతో పనిచేస్తారు. ఉద్యోగస్తులు జేబులో పెట్టుకుంటే తోటి ఉద్యోగస్తులనుండి సమస్యలు రావు. ఈ గవ్వలను తాకి ఏ పని మొదలెట్టినా అది విజయవంతమౌతుంది.


- తెన్నేల్లయల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర సామగ్రి కావల్సినవారు మాకు ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే, పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్ మ్యాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

:09840259871, 04424837505
BAKTHITODAY PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM
Balabharathi Nilayam, Post Box No. 2645, New No. 49
Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
www.bakthitoday.blogspot.com ; www.indiamart.com/bakthitoday-pavithra

శ్రీ గురుభ్యోన్నమః

# కంచి పరమాచార్య జగద్గురు శ్రీచంద్రశేఖర మహాస్వాములవారి 121వ జన్మదిన మహాసభలు వైభవంగా జరిగాయ్!!!







ఆది శంకర భగవత్పాదులపై భక్తజనులకెంతటి పూజ్యభావమున్నదో– కంచి కామకోటీ పీఠ జగద్గురువులు పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర మహాస్వాములపై భక్తుల కంతటి పూజ్యభావం ఉన్నది. ఆది శంకర భగవత్పాదుల వలె శ్రీమద్మ పరమాచార్య ఆసేతు హిమాచల పర్యంతమూ కాలినడకనే యాత్ర చేసారు. విశ్వంలో కంచి జగద్గురు శంకర పీఠానికంతటి అత్యున్నత స్థానమందుండటానికి శ్రీ పరమాచార్యయే కారణం. మహాత్ములెందరో వారి దర్శనం చేసుకుని తరించారు. దేశభాషలన్నీ వారికి విదితమే!

అట్టి మహాస్వామి దర్శనం చేసుకుని ఆశీర్వదింపబడటం నా అదృష్టం. ఇటీవల కంచి శంకర స్వాములు శ్రీశ్రీశ్రీ జయేంద్రసరస్వతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వాములు పనుపున శ్రీశ్రీశ్రీ పరమాచార్య చంద్రశేఖరేంద్ర స్వాములవారి 121 సం॥ము జన్మదినవేడుకలు జూన్ 10వ తేదీ నుండి 12 వ తేదీ వరకూ కంచిలో మహావైభవంగా జరిపించారు.

అనేక వైదికపరమైన యాగములూ, సాంస్కృతిక కార్యక్రమములు జరుపడమే గాకుండా దేశంలోని అనేక నగరాలూ, పట్టణములూ, గ్రామముల్లో కూడా పరమాచార్య 121 జన్మదినోత్సవాలను జరుపడం చిత్రాతి చిత్తంగా జరుపడం విశేషమే కాదు ఆకార్యకర్తల అదృష్టమని చెప్పాలి. వారందర్నీ అభినందిస్తూ పరమాచార్యకు శిరసా నమామి యనే గురువందనం చేస్తున్నాను.

# కృష్ణమ్ వందే జగద్గురుమ్!
# అఖిల ప్రపంచ ప్రేమావతారుడు శ్రీ సత్యసాయి భగవాన్!



అఖిల మానవులకు నానందమొనగూర్చి
రక్షించుచుండుటే దీక్ష నాకు!
సన్మార్గమును వీడి చరియించువారల
పట్టి కాపాడుటే వ్రతము నాకు!
బీదసాదలకైనను పెనుబాధ తొలగించి
లేమిని బాపుటే ప్రేమ నాకు!
మంచిచెడ్డలు కూడ మనసులో సమముగా
భావించుచుండుటే భక్తి నాకు!
ఆశ్రితానను డీతడే యాప్తబంధు
పనగ బేరొంది నాయందు నలరువారి
నేనెన్నడును మరువబోను! నేనిదియే నిజము
అట్టి నా పేరు చెడుట యెట్లగును భువిని.

–అంటూ తన అవతార లక్ష్యాన్ని వివరించారు. 85 సం॥ల భగవాన్ బాబావారి జీవిత ప్రస్థానాన్ని ఒక్కసారి పరిశీలిస్తే వారి ప్రజా సంక్షేమ లక్ష్యము మనకవగతమవుతుంది. అఖిల మానవాళిపై అవ్యాజప్రేమతో ఆయన నిర్వహించిన అనేకానేక ధార్మిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు మానవాళి మనోఫలాకలపై మరువలేని, మరపురాని దివ్యప్రదమైన ముద్రను వేస్తాయన్నది నిదర్శనం. ప్రపంచంలోని 270 దేశాల నుండి అసంఖ్యాకంగా భక్తులు ప్రశాంతి నిలయానికి విచ్చేసారు. విచ్చేయుచున్నారు. ప్రశాంతి నిలయము ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం. అన్ని మతాల వారు, అన్ని జాతులవారు బాబావారిలో వారివారి ఇష్టదైవాలను చూచుకుంటున్నారు. ఆరాధించుకుంటున్నారు. బాబావారు చూపుతున్న ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తూ ఉంటున్నారు.

## ఉచిత ఆధ్యాత్మిక విద్య - ఉచిత వైద్యం

నిజమైన విద్య అంటే ఆధ్యాత్మిక విద్య అని, విద్యార్థికి కావలసినవి సత్ప్రవర్తన, సద్బుద్ధి వంటి సద్గుణాలని దాని ఆవశ్యకతను తెలియచెప్పి ఆయనే ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించి దాని ద్వారా విద్యార్థులను వివేకవంతులుగా మారుస్తున్నారు. సరస్వతీ నిలయాలు లక్ష్మీనిలయాలుగా మారి విద్యాసంస్థలు విద్యార్థులను తయారుచేసే కర్మాగారాలుగా మారి విద్యావిధానం వెఱ్ఱితలలు వేస్తున్న ఈ తరుణంలో కేవలం విద్య ధనసముపార్జనకే కాదని గుణ సముపార్జనకి అని నిరూపిస్తూ కె.జి. నుండి పి.జి. వరకు ఉచిత విద్యను అత్యుత్తమ సంస్కారాన్ని అందించారు. గుణవంతులైన యువతీ యువకులను నేటి సమాజానికి అందిస్తున్నారు భగవాన్ బాబా. బాబా అందిస్తున్న ఈ అత్యావశ్యకమైన విద్యావిధానాన్ని ఎంతోమంది మేధావులు, విద్యావంతులు కొన్ని ప్రభుత్వాలు సైతం ఆచరణలోపెట్టి అనూహ్యమైన అద్భుతమైన అభిలాషణీయమైన ఫలితాలు పొందుతున్నారు.

కోటీశ్వరుడైనా, కడుపేదవాడైనా రోగాలబారిన పడినపుడు వైద్యము తప్పనిసరి. కాని శ్రీమంతుడు ఎంత ఖర్చైనా వైద్యం చేయించుకోగలడు. మరి పేదవాని పరిస్థితి ఏమి? దీనులకు ఆపన్నులకు, రోగపీడితులకు కుల, మత, వర్గ, ప్రాంత విచక్షణలకు అతీతంగా అత్యంత వ్యయంతో కూడిన, అతి క్లిష్టమైన, అరుదైన వైద్యమును ఉచితముగా అందిస్తున్నారు. వందల కోట్ల రూపాయలను వెచ్చించి పుటపర్తి బెంగుళూరులలో భగవాన్ బాబావారిచే స్థాపించబడిన శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఇందుకు సాక్ష్యం. నిస్వార్థ, ఉచిత ఆదర్శ వైద్య సేవలను అందిస్తున్న వైనం యావత్ప్రపంచానికి ఆదర్శదాయకం. ఇంతటి మహత్తర కార్యాన్ని భగవాన్ బాబావారు చేసి చూపించి జగత్తుకే ఆదర్శపురుషుడైనారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉచిత ఆపరేషన్‌లు పొందిన రోగుల సంఖ్య పరిశీలిస్తే భగవాన్ బాబావారు దీనజనావళిపై, రోగపీడితులపై ఎంత ప్రేమతో ఉచిత వైద్య సేవలను అందిస్తున్నారో అవగతమౌతుంది. ఒక్క నయాపైసా కూడా తీసుకోకుండా లక్షల విలువచేసే వేల ఆపరేషన్లు చేయించడం ఒక్క భగవాన్ బాబా వారికే సాధ్యమైనది.

## శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందినవారు:

కార్డియాలజీ వైద్యవిభాగంలో 53,119 మంది యూరాలజీలో 43,493, న్యూరోసర్జరీ విభాగంలో 10,710, ఆర్థోపిడిక్స్‌లో 4608, ఆప్తాల్‌మాలజిలో 48,096 మంది, జిఐ ఎండోస్కోప్‌లో 1,927 మంది, ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో 3,832 మంది శస్త్రచికిత్సలు చేసుకున్నారు. భగవాన్ బాబావారు మానవాళికి అందిస్తున్న ఈ ఉచిత వైద్యసేవలను ఆదర్శంగా తీసుకొని యావత్ప్రపంచములోని ఆయన భక్తులు వారివారి స్థాయిలలో ఉచిత వైద్య సేవాశిబిరాలను, రక్తదానాలను, దీర్ఘరోగులకు ఉచిత వైద్యము శ్రీ సత్యసాయి సేవా సంస్థల ద్వారా అందించారు.

(తరువాయి **16**వ పేజీలో)

Beautiful City - Beautiful Hotel

DO NOT MISS
Foreverar your Serivice in the Heart of Visakhaparnam
HOTEL Daspalla
Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

*Compliments from*
**Sri Krishna Bhat**
When you come to
Holy Pilgrimage Centre Tirupati & Tirumala
**WOOD SIDE ANNEXE**
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.
**WOODSIDE**
Ring Road, Tirumala. Ph : 517504
**HOTEL WOODSIDE**
E.Car Street, Tirupathi. Ph : 2284464

# మీ పూర్వ నాయకులందరూ సింహకిశోరులు! తలవంచడం వారికి తెలియదు!!



అలాటి సింహాకిశోరుల తరంలోనివారు! దాసోహమని బ్రతకకండి! తెలుగులను అడుగడుగునా అణచివేస్తున్న వారికా దాసోహ మనడం? ఏంవి సమంజసం!

టంగుటూరి ప్రకాశం పంతులు, భోగరాజు పట్టాభిసీతా రామయ్య, నీలం సంజీవరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య, సంజీ వయ్య వంటి మహామహుల వంశాంకురంగా పుట్టి, వ్యక్తిగత విలువల్ని మరచి 'దాసోహం-' అని బ్రతకడం ఏంవిటని కొందరు నన్ను ప్రశ్నిస్తూంటారు.

మీరు శక్తి హీనులా? రాజకీయ పరిజ్ఞానం లేని వారా? ఎందులో మీరు తక్కువ? ఎందుకు దాస్యం భావంలో ఉన్నారు? వారేంవైనా దేవతలా? దేశసేవ చేసినవారా? దేశ సాంప్రదాయ సాంస్కృతి నెటింగినవారా? మీ ముక్కులను కోసి రక్తధారులుగా చేసారు, ఆఘ్రాణింపు శక్తి లేకుండా చేసి, నియంతల్లా వ్యవహరిస్తున్న వారని మీకు రవంత గ్రహింపు శక్తి లేదా? రెండుగా విడివడ్డారు! స్నేహితులుగా విడివడ్డారా; ద్వేషమును పెరిగింపచేసి, పరస్పర శతృత్వము పెంచుకుని విడివడ్డారు!

మిత్రత్వం శత్రుత్వంగా మారింది! ఈ ఇంటికాకి ఆ ఇంటికి వాలని పరిస్థితి కల్పించారు? ఎవరో కల్పించగా మీరు బాధ్యత వహిస్తున్నారు! దాస్య భావం విడనాడండి! మీలోని నాయకత్వ ప్రతిభను మీరే తెలుసుకోండి. మీ భవిష్యత్తును మీరే నాశనం చేసుకోకండి. సింహ కిశోరముల్లా బ్రతకండి! ఆ శక్తి, ఆసక్తీ మీలో లేదా- యని అడుగు తున్నాను.

(రాజకీయ ప్రమేయంలేని ఓ మిత్రుణ్ణి!)

(15వ పేజీ తరువాయి)

## శ్రీ సత్యసాయి సుజల మంచినీటి పధకము:

జలము జీవనాధారము, ప్రాణాధారము, అటువంటి జలము ఈ రోజున అన్ని ప్రాంతాలకు అందుబాటులో లేదు. కలుషితజలము త్రాగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసలకు ఓర్చి జలమును తెచ్చుకుం టున్న ప్రజలు ఎంతోమంది ఉన్నారు. ముఖ్యముగా రాయలసీమ దాహార్తిని ఏ ప్రభుత్వాలు కూడా తీర్చలేకపోయాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా ప్రభుత్వాలు కల్పించవలసిన కనీస నీటి వసతి నీటిపై వ్రాతలుగా మారిపోయింది. ప్రజలకు కనీస అవసరమైన జలమును అందించాలని బాబా కంకణం కట్టుకున్నారు భగవాన్ బాబా. సంకల్పానికి కార్యరూపంగానే ఎన్నో ప్రాంతాలలో భగవాన్ బాబా సుజల జలం అందించారు. ప్రజలు స్వచ్ఛమైన తియ్యని నీరును ఆస్వాదిస్తున్నారు. ఈ క్రింది గణాంక వివరాలు పరిశీలించండి.

అనంతపురం జిల్లాలో 731 గ్రామాలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 141 గ్రామాలు, మెదక్ జిల్లాలో 179 గ్రామాలు, తూర్పుగోదావరి జిల్లాలో 220 గ్రామాలు, పశ్చిమగోదావరి జిల్లాలో 230 గ్రామాలు, చెన్నై మహానగరం కూడా ఈ పథకంలో లబ్ధిపొందటం విశేషం. భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థలవారు యావత్ప్రపం చంలో అనేకచోట్ల మంచినీటిని అందించే కార్యములో తమవంతు పాత్రను నిర్వహిస్తున్నారు. అనేక మారుమూల నీటివసతి లేని గ్రామాలలో ప్లాంట్లను స్థాపించి స్వచ్ఛమైన మంచినీరు అందిస్తున్నారు. ఈ ఆదర్శవంతమైన సేవలను నిరాడంబరంగా ప్రచారానికి అతీతంగా అందిస్తున్నారంటే కారణం సత్యసాయి భగవాన్ సాయే! సత్యసాయీశుని నిత్యమననంతోనే 100వ వడిలోకి వచ్చిన – మా శ్రేయో గాములు **విద్వాన్ గోగినేని కనకయ్యగారు** మరో దశాబ్దం జీవించాలని నా ప్రార్థన. అను క్షణమూ నా ఆరోగ్యాన్ని కాంక్షించే యీ మహానుభావుని ఉత్తరాన్ని సంచికలో పొందుపరిచాను.

**– గోటేటి**


# వశీకరణ కవచం

ధర రూ. 1000/- మాత్రమే

Vasikarna Kavacham



ఇంట్లో పిల్లలు మీ మాట వినడంలేదు. మాటకు మాట సమాధానం ఇస్తున్నారు. తల్లితండ్రులంటే భయభక్తులు వుండటంలేదు. ఏం చేయాలి? భార్య భర్తమాట వినదు, భర్త భార్య మాట వినడు.. ఏం చేయాలి? ప్రేమికుల్లో ఒకరిమాటకు మరొకరు విలువ ఇవ్వడంలేదు.. ఏంచేయాలి? ఆఫీసులో మీ పై అధికారి మీ సహనాన్ని పరీక్షిస్తున్నారు. వారి మెప్పు పొందాలంటే ఏం చేయాలి. డబ్బు తీసుకున్న బాకీదార్లు అనుకున్న సమయానికి తిరిగి చెల్లించడం లేదు.. ఏం చేయాలి? విద్యార్థులకు చదివినది గుర్తుండటంలేదు.. ఏం చేయాలి? అవివాహితులకు వివాహయోగం త్వరగా కలగటంలేదు.. ఏం చేయాలి? వీటన్నిటికీ ఒకే సమాధానం వశీకరణ కవచ ధారణ. – చల్లా జయదేవానంద శాస్త్రి

పై పవిత్ర సామగ్రి కావల్సినవారు మాకు ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే, పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్ మ్యాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

:09840259871, 04424837505

Estd. 1975

BAKTHITODAY PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM

Balabharathi Nilayam, Post Box No. 2645, New No. 49

Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024

www.bakthitoday.blogspot.com ; www.indiamart.com/bakthitoday-pavithra


## గోగినేని వారి ఆత్మీయ లేఖ

**అత్యంత ఆప్తులు పూజ్యులు గోటేటి శ్రీరామారావుగారికి,**

నమస్కారములు. తమరు, తమ కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉన్నారని భావిస్తున్నాను. తమ ఉత్తరం అందినది. అందరి క్షేమ సమాచారములను గురించి కూడా వ్రాసారు. మీ విషయాలు ఎప్పటికప్పుడు మా మౌలాలీ జక్రయ్య మొదలైనవారు చెపుతున్నారు. తమ ఆరోగ్యాన్ని గురించి మీ వద్దనుండి ఉత్తరము వచ్చినపుడు అందరికి తెలియపరుస్తూ ఉంటాము. తమ ఆరోగ్యము మందులు వాడిన తర్వాత మార్పు వచ్చిందని మీ దస్తూరి ద్వారా తెలుసుకొని ఆనందిస్తున్నాను. చిరంజీవి మోహన్ మీ ఆరోగ్యము గురించి మీ యోగక్షేమాలు అడుగుచూ ఉంటారు. నా ఆరోగ్యాన్ని గురించి మీరు వ్రాసే ఉత్తరం ద్వారా బాధపడుచున్నట్లు అర్థమవుచున్నది. నా ఆరోగ్యం గురించి మీరు బాధపడ అక్కరలేదు. మీరు రానవసరము లేదు. ప్రధానంగా మీ ఆరోగ్యాన్ని గురించి జాగ్రత్త వహించవలసినది. నా వయస్సు 100కు దగ్గరలో ఉన్నాను. ఇంతకాలం భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారు, తమలాంటి అనుభవజ్ఞులు ఆశీస్సులు అభిమానములే నా ఆరోగ్యానికి రక్ష. చిరంజీవి మోహన్ నా ఆరోగ్యము పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నాడు. ఇద్దరిని నా సంరక్షణ కొరకు ఉంచారు. ఇద్దరు డాక్టర్లను ఏర్పాటు చేసారు. వారు అనునిత్యము నా ఆరోగ్యము పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. డాక్టర్లు ఉదయం, సాయంత్రం వచ్చి పరీక్ష చేస్తుంటారు. అవసరమైన సలహాలు ఇస్తున్నారు. జాతస్య మరణం ధృవం. తప్పదు కదా! మనం ఎల్లప్పుడు భగవన్నామ స్మరణ చేసుకుంటూ ఆనందంగా జీవనాన్ని కొనసాగించాలి. ప్రముఖాంధ్ర మాసపత్రికను మహానుభావుల జీవితాలను గురించి, భగవద్గీతను గురించి, ప్రారంభంలో మీ ఎడిటోరియల్‌లో మీ అనుభవాలను ఎంతో సారవంతంగా వ్రాస్తున్నారు. అందులకు నేను ఎంతో ఆనందిస్తున్నాను. ఈ ఉత్తరం వ్రాసినపుడు చిరంజీవి మోహన్ నా వద్దనే ఉన్నారు. తమరు ఆరోగ్యంగా శతమానం భవతు అంటూ భగవంతుని ప్రార్థిస్తూన్నాను.

**సర్వేషాం స్వస్తిర్భవతు సమస్త సన్మంగాళిభవంతు ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః**

స్వస్తి **గోగినేని కనకయ్య**, గుంటూరు

# కనుముక్కు తీరులు బాగుంటేనే అందము ఉంటుంది! నంది తిమ్మన 'ముక్కు' తీరుని వర్ణించి 'ముక్కు తిమ్మన' అయ్యాడు!!

-కృష్ణరాయని అరణపు కవిగా రాణించాడు-

శ్రీకృష్ణదేవరాయల అష్టదిగ్గజకవుల్లో అల్లసాని పెద్దన తరువాత అంతటి ఆత్మీయ కవిదిగ్గజం నంది తిమ్మన. ఆయన కలం నుంచీ అపురూప వెలుగునొందిన కావ్యం 'పారిజాతాపహరణం'. ఈ కావ్యంలోని ఒక రసతుల్యమైన అంశం రాయలవారి హృదయాన్ని స్పురిస్తుంది. పైగా తిమ్మన గారు అరణపు కవి. రాణి తిరుమలదేవితో బాటు అరణముగా (కానుకగా) వచ్చిన అరణపు కవి తిమ్మన.

–అన్ని రకాల పుష్పములపైనా వాలే తుమ్మెద తనపై నెందుకు వాలదని సంపెంగ పూవు అలిగినది! అలిగినదూరకుండా అడవికి వెళ్లి భగవంతుని కోసం ఘోరమైన తపస్సు చేసినది. భగవంతుడు ప్రత్యక్షం కాగానే తన అలుక నెఱిగించినది. భగవంతుడు ప్రసన్న హృదయంతో 'నీవు అందమైన అమ్మాయిల ముక్కుగా అవతరించి రత్నాభరణవై రాణించగలవమ్మా' యనే ఓదార్పు వరం ప్రసాదించాడు. ఆ పద్యమునిచట చదవండి:



**నానాసూన వితాన వాసనల నానందించు సారంగమే**
**లానొల్లదటంచు గంధఫలి, బల్ కానన్ తపంబంది, యో**
**షానాసాకృతిబూని సర్వసుమనస్సౌరభ్య సంవాసియై**
**పూనెన్ ప్రేక్షణ మాలికా మధుకరీ పుంజంబు లిర్వంకలన్.**

ఇహ ముక్కు విషయానికి వెడదాం: ముక్కుపుడకలో రత్నంగానీ, వైఢూర్యమునుగానీ, కెంపునుగానీ పొదిగినపుడు దాని అందం ఆడ'దాని' అందాన్ని రెండింతలు చేస్తూంది.

ముక్కు పుడకకు ముక్కెర అనెడు నామాంతరమున్నది. ముక్కు ఆభరణ పూర్వకంగా ఎంత అందమైనదో, ఆఘ్రాణింపు (వాసన) లోనూ అంత ప్రధానమైనది. నాదమును శ్రావ్యంగా వినిపించడంలో కూడా ముక్కు ప్రాధాన్యత గొన్నది.

తలమీద జుట్టునుండి, నుదుటి మీద విభూతిరేఖలు, ముక్కులకు ముక్కుపుడకలు పెట్టడము ముఖము మీదగల మూడు ముఖ్యమైన సాంప్రదాయములుగా తలచేవారు. ముక్కుపుడకలు ధరించెడి ఆచారము స్త్రీలది. భ్రూమధ్యస్థానమున ముక్కు పైకొసమీద కుంకుమబొట్టు ఉంచెడివారు. కనుబొమల మధ్య భాగమున ఆత్మనివాసమై ఉన్నదని, ఆత్మను పూజిస్తున్నామను ఉద్దేశముతో కుంకుమబొట్లు పెట్టెడివారు. ఆడవారు కుంకుమబొట్టుతో ఆత్మస్థానమును పూజ్యభావముతో గుర్తించెడివారు.

ఆడవారికి ముఖ్యసాంప్రదాయమైన ముక్కుపుడకలు ధరించడము ఇప్పటికినీ కొంతవరకు మిగిలి ఉన్నది. ముక్కుపుడకలలోని సాంప్రదాయ అర్థము నెరుగము. ఆడవారిలోని ముక్కుపుడకల సాంప్రదాయము తెలుసుకొందాము. మన శరీరంలో దాదాపు మూడున్నర లక్షల నాడులున్నాయి. వాటియందు ఆత్మచైతన్యశక్తి ప్రవహిస్తూ శరీరంలోని అనువణువును కదిలించి పనిచేయిస్తున్నది. లక్షల నాడులలో ప్రవహించు ఆత్మచైతన్యశక్తి ఒక కేంద్రము నుండి వస్తున్నది. ఆ కేంద్రము బ్రహ్మనాడిలో కలదు. దీనిని బట్టి ఆత్మ బ్రహ్మనాడిలో నివాసమై ఉన్నది. బ్రహ్మనాడి నుండి ఆత్మ మొదట రెండు నరముల ద్వారా శరీరమంతటికి వ్యాపించుచున్నది. మొదటి ఆత్మ ప్రవేశ ద్వారములైన రెండు నాడులను తెలుపడమే "ముక్కు పుడకలు ధరించెడి సాంప్రదాయము". శరీరంలో జన్మ ప్రారంభమైనప్పుడు బ్రహ్మనాడి నుండి ఆత్మ మొదట కుడి ఎడమలుగానున్న రెండు నాడులలో ఒక్కమారుగ ప్రవేశిస్తున్నది. కుడిప్రక్క నాడిని సూర్యనాడి అనీ, ఎడమప్రక్క నాడిని చంద్రనాడి అనీ అంటారు. మధ్యలో గల బ్రహ్మనాడిని సుషుమ్ననాడి అనియూ, ఎడమప్రక్కగల చంద్రనాడిని పింగళనాడి అని అంటారు.

**మన శరీరంలో ఆత్మ వ్యాపిస్తున్నదని తెలియజేయు సాంప్రదాయమే ముక్కుపుడక ధరించడం.** స్త్రీల ముక్కు రంధ్రములలో కుడి ముక్కుపుటమునకు సూర్యబింబం వంటి గుండ్రని ఆకారముగల ముక్కుపుడక ఉండెడిది. అలాగే ఎడమ ముక్కుపుటమునకు చంద్రబింబము వంటి అర్థచంద్ర ఆకృతి కల్గిన ముక్కుపుడకను ఉంచెడివారు. పూర్వము ముక్కుపుడకలు ఉన్నవంటే అవి సూర్య చంద్ర ఆకారముతో తప్ప వేరువిధముగా ఉండెడివి కాదు. ఈ కాలములో వాటి ఆకారములు పూర్తిగా మారిపోయి రకరకముల ముక్కుపుడకలు తయారైనవి. పూర్వం ముక్కు పుడకలు ఉండెడివనుటకు ఆధారముగా అక్కడక్కడా ఆకారము మారిన ముక్కుపుడకలు కలవు. పూర్వము సూర్యచంద్ర ఆకారము కల్గిన ముక్కుపుడకలనే కాక బ్రహ్మనాడిని తెల్పుచు రెండు రంధ్రములకు మధ్యలో ముక్కు కొనభాగమున 'బులాకి' అను పేరుగల ఒక రింగులాగ బంగారపు కొండిని తగిలించి దానికి ఒక ముత్యమును వేలాడదీసెడివారు. రెండు రంధ్రముల మధ్యన గల కొండిలాంటి దానిని బ్రహ్మనాడి అని పూర్వము గుర్తుంచెడివారు. బ్రహ్మనాడిలో స్వచ్ఛమైన ఆత్మగలదు కావున ఆత్మను తెల్లని ముత్యముగ చూపుచు మధ్యలో వేలాడదీశారు. అదియే అడ్డపాస. ఈ అలంకారము వలన సూర్య చంద్ర నాడులు వాటి మధ్యగల బ్రహ్మనాడి తెలియును. ఆ విధముగ తెలియుటకు ముక్కుపుడకలు ధరించెడి ఆచారముండెడిది. ఇప్పటికినీ భరతనాట్యము చేయువారు అలంకరణలో ముక్కు పుడకలు రెండు వేరు ఆకారములో ఉన్నప్పటికీ మధ్యలోగల బ్రహ్మనాడి గుర్తు ముత్యముతో పద్ధతి ప్రకారముంటున్నది. ఎంతో అర్థముగల ముక్కుపుడకలు మరియు బులాకీ హిందూ సాంప్రదాయములలో ముఖ్యమైన అలంకరణ ఆచారమని తెలియాలి. ఈ ప్రకారముగ ముక్కుపుడక సొగసులను సొగసును నంది తిమ్మన వర్ణించారు. ●


*If you want Comfortable Stay - Stay at*

badam group

**BADAM BALAKRISHNA HOTEL**

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114


**(శ్రీపాద : 6వ పేజీ తరువాయి)** 'నా తెలుగుపై నేనెందుకు ధిక్కార స్వరమునకు లోనవ్వాలి? జన్మనిచ్చిన తల్లిపాల సారంతో పెరిగినవాణ్ణి; నా తల్లి భాష స్వరాన్ని, మాధుర్యాన్ని మదించి ఆస్వాదించాలి'– అని– 'ఓం మహాభారతాయ నమః' – అంటూ నన్నయ్యగారి భారతంతో అక్షర స్వీకారాధ్యయనం ప్రారంభించారు. గ్రాంధికాధ్యయ నంతో ప్రారంభమైన శాస్త్రిగారి భాషా సేద్యం, క్రమేణా నలువురికీ అవగాహనమయ్యే వ్యావహారికి భాషా యజ్ఞం చేయించింది. యజ్ఞ హవిస్సులు వ్యావహారికి భాషపై దృష్టిని లగ్నం చేసింది. 'ప్రబుద్ధాంధ్ర' పత్రిక ద్వారా ఆయన అలుపెరుగని పోరాటం చేసారు; అనవరతమూ తెలుగు – తెలుగు అంటూ తెలుగు వెలుగుదనానికి నిరంతం కృషి చేసారు. తన జీవితాన్ని అంకితం చేసారు. నా తెలుగుభాష శాస్త్రీయం, నా తెలుగుభాష యుగయుగాలుగా ప్రవహిస్తూన్న భాష. ఇవాళ భాష ఆ భాషలోంచి ఒకమాట, ఈ భాషలోంచి ఒకమాట యెరువు తెచ్చుకుని భారత విద్యను దర్శింపచేస్తున్నది. కానీ నా తెలుగు భాషా సరస్వతి తేనె చిలుకు లందించింది గాని నిరుచప్పదనం కాదు. నా తెలుగు భాష స్వతంత్రంగా బ్రతకకల్గిందే కానీ, కృత్రిమ సాధనలతో ప్రాణవాయువు కూర్చుకోవలసింది కాదు; అక్రమదోషాదు లతో పోషింపబడవలసినది కానేకాదు. తెలుగు ప్రాంత భాష పలుకుబడిలో ఒక్కొక్క జీవకణం ఉన్నది. అన్నీ ఒక్కటిగా చేర్చగలిగే సమన్వయకర్త రావాలి. భారతదేశం అంతా వీరవిహారం చేసి, మహాసామ్రాజ్యాలు నిర్మించి, అనేక మహాప్రాంతాలను నిర్మించిన తెలుగువాడు– భాషరాని మట్టితలకాయ లేనివానిగా ఉండరాదని ఆవేశంగా ఆనాడే శాస్త్రిగారు అన్నారు.

నేను ఆంధ్రుణ్ణి, తెలుగువాణ్ణి, నా పూర్వుల రక్తమే నాలో ప్రవహిస్తున్నది. నేను ప్రవర్తకుణ్ణి. కవి, రచయిత హృదయం అతి సున్నితమైనది. సాధారణ మనుజుడు చూడలేని ఆనందాన్ని ఆస్వాదించగలడు. ఆస్వాదింపచేయగలడు. కావ్యాన్ని సృజిస్తాడు. కావ్యానందాన్ని జుర్రింపచేస్తాడు. తెలుగు భాషలోనే ఆ రసాన్వేషణాన్ని చేయగలరు, పంచగలరు, పెంచగలరు! అలా రసాస్వాదనను చేయించగల శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి జననం 1891 సం॥ ఏప్రిల్ 23గనూ, అంతిమ శ్వాస విడిచి పరమపదించిన 1961 సం॥ ఫిబ్రవరి 25 యని మననం చేసుకుంటూ, వారికి నివాళిగా తెలుగువారు తెలుగు భాషను తమ శ్వాసగా భావించడానికే యీ వ్యాస అంతరార్థం. ●



**ఆ మోములో ఓ ప్రస్ఫుటమైన ప్రశాంతత ఉన్నది. నిరాడంబరత ఉన్నది. నిబద్ధత ఉన్నది. దర్జా ఉన్నది. నిర్మలమైన ఆనందం ఉన్నది. ప్రగతి చూపు ఉన్నది. వెరశి అన్నీ కలిపితే - పరుచూరి హనుమంతరావు.**

# పరుచూరి హనుమంతరావు ప్రెస్‌చూరు హనుమంతరావు అయ్యారు!

## - 91 ఏండ్ల చిరుముఖి వయస్కుడు! శరీర ధృఢత్వం సడలలేదు. చిట్టూర్పు నుంచీ వచ్చాడు! నిట్టూర్పులేవీ పడలేదు -

ధనికొండ హనుమంతరావు తరువాత పరుచూరి హనుమంతరావు. నాకు తెలిసిన ప్రకారము 'ప్రెస్'ని గూర్చి ఎరుగకుండా ప్రెస్ సేద్యం చేసి పంటలు పండించుకున్న మోతుబరీ రౌతులు. ధనికొండ హనుమంతరావుగారి క్రాంతీ ప్రెస్సు ఆయన బ్రతికి ఉన్నంతకాలమే బాగా బ్రతికింది. బి.నాగిరెడ్డిగారి బి.యన్.కే ప్రెస్– రెడ్డిగారి వయసుడిగే సరికి ప్రెస్‌కు కూడా శక్తి ఉడిగి, చిరునామా చెరిపేసుకుంది. అలా చాలా ప్రెస్సులు తరువాతి తరం వచ్చేసరికి అదృశ్యమయిపోయాయి. హనుమంత రావుగారు దీర్ఘమార్గదర్శనం చేసి కుమారులను, మనుమలనూ విదేశాలకు పంపి మేధావులుగా తయారు చేసారు. వారికళ్లముందు వారెంతో కృషి చేయడంతో ఆసియాఖండంలోనే అతి పెద్దప్రెస్సుగా ప్రగతి ప్రింటర్సు పేరు ప్రఖ్యాతులను తెచ్చుకుంటూంది. వీరి ప్రెస్సుతో ఈ ఖండంలోనే సరితూగేవారు లేరు. ప్రగతీ ఆర్టు ప్రింటర్స్ అను పేరును సార్థకం చేసుకుంటున్నారు. స్వతహా హనుమంతరావు ఎర్రపార్టీ (కమ్యూనిస్టు) వీరుడు. హైదరాబాద్‌లోని ఆయన విలాసప్రాంతం కూడా రెడ్‌హిల్సు (ఎర్రకొండలు). హనుమంతరావుగారు అదృష్టవంతుడు. చిన్నప్పట్నుంచీ చేతిలో ఏగాణీ లేనప్పటికినీ కష్టాలకు చోటివ్వలేదు. ఆయన తల్లిదండ్రులు శ్రీరామమ్మ – నరసయ్యలకు చదువురాదు.కానీ వ్యవసాయ ఫలసారమ్ములలో దిట్టలు. 200 గడపలకు మించని గ్రామం. ఆ ఊరిలో ఎవరికీ అక్షరాలు రాకపోయినా – హనుమంతరావుకు అన్ని అక్షరాలూ వచ్చు. అన్ని రంగాల్లోనూ ఆరితేరినవాడే! కమ్యూనిస్టుగానీ కమ్యూనలిస్టు కాడు. కమ్మదొరేగానీ– క్రయం చేసే అన్యవర్ణాలపట్ల 'కమ్మదనం'గా ఉండే నైజం. పూజలందు విశ్వాసం లేదుగానీ, ఎవరైనా పూజలకు పిలిస్తే పూజలో కూర్చుంటాడు. శాంతమూర్తియేగానీ, ఉద్యమాలు వచ్చినపుడు నాగలితో భూమిని దున్నినట్లు దున్ని పారేస్తాడు 'ఎవరికీ భయపడడు. చల్లపల్లి రాజావారినే సవాలు చేసినవాడు. ఆయన దివాను హనుమంతరావుగారి ఊరికి వచ్చి, చెరువును వేలంవేసి, ఆ డబ్బును చల్లపల్లి దివాణంకు పంపండి – అన్నాడు. ఊరివారి నోరులు మూతపడ్డాయి. హనుమంతరావు అలా వీలులేదన్నాడు – మధ్యలో నీకెందుకురా గొడవ ఊరుకోరా– అనిన పెద్దలను ఖాతరు చేయలేదు. ఆ డబ్బును తిరిగి ఊరి అభివృద్ధికే ఖర్చుపెట్టాలని భీష్మించాడు. దివాణంవారు తలొగ్గక తప్పలేదు. ఆ డబ్బుతో ఊరిలో ఓ గ్రంథాలయం ఏర్పాటుచేసారు. దానికి రవీంద్రుని పేరుపెట్టారు.

అంతేనా – చిన్నతనంలో ఆ ఊళ్ళోని కోమటి అబ్బాయితో సావాసం చేసేవాడుగాని వాణ్ణి బెల్లం ముక్క పెట్టకపోతే ఏం చేస్తానో చూడు అని బెదరించేవాడు అలా బెల్లం తినడం వల్లనో యేమో హనుమంతరావు మనసులో తీయదనం పెరిగింది. ఆ తీయదనం మాటలే నేను కలుసుకున్నప్పుడల్లా పొందుతూంటాను.

ఉద్యమాల్లో హనుమంతరావు దిట్ట. ఆ రోజుల్లో ఆయన కమ్యూనిస్టులు జరిపిన తెలంగాణా సాయుధ పోరాటాలకు మద్దతు యిచ్చారు. ఫలితంగా ఆర్నెళ్లు రాజమండ్రి జైలులో గడిపాడు. తరువాత కడలూరు జైలుకు మార్చినపుడు కమ్యూనిస్టు నేతలు ఏ..కె. గోపాలన్, కడియాల గోపాలరావు, మోటూరి హనుమంతరావు, విశాలాంధ్ర గోపాలరావు సహఖైదీలుగా ఉండడం వలన వారితో స్నేహం యేర్పడింది. జైలునించి వచ్చిన తరువాత ఆయన విద్యారంగంలో విద్యార్థిగా ప్రవేశించి బి.ఎ. పట్టా అందుకున్నారు. అంతటితో ఆయన ఉద్యమచరిత్ర ఆగలేదు. ఆంధ్ర రాష్ట్రోద్యమం ప్రారంభమైంది. ఉద్దండదండులైన తరిమెల నాగిరెడ్డి (సంజీవరెడ్డి బావమరిది), నార్ల వేంకటేశ్వరరావు, టంగుటూరి ప్రకాశం పంతులుగారితో పనిచేసారు. ఆ పరిచయ భాగ్యంతో **విశాలాంధ్ర** పత్రిక కొలువు లభించింది.

ఇలా ఓ ఉద్యమకర్తా, పత్రికా సంబంధం తరువాత నటునిగా నాటకాలు, సినిమాలు, బుర్రకథలు చెప్పడం– ఇలా అలా ప్రజానాట్యమండలిలో ఎన్నో విన్యాసాలు చేసారు. ఎన్ని చేసినా ఆత్మగౌరవానికి లోపం లేకుండా చేసారు. పెళ్ళికూడా వింతే. నాలుగేనాలుగు పోస్టుకార్డులు వేసి పెళ్ళి చేసుకున్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్యకెంతో సేవ చేసారు.

అడిగినవారి కెందరికో ఉచితంగా ముద్రణం చేసే లక్షణం ఆయన వద్దనే ఉంది. తాపీ చాణుక్యతో కలిసి నాగార్జున ఫిలిమ్స్ అనే చిత్రసంస్థ పేరుతో నిర్మాణానికొడిగట్టారు. నెగటివ్ ఫిలిమ్ కొరతతో యిబ్బందిపడ్డారు. సారథీఫిలిమ్ స్టూడియోలో పనిచేసినట్టు నాకు గుర్తు.

కమ్మవారి సంఘం తరపున హైదరాబాద్‌లో ఓ పెద్ద కల్యాణమండపం కట్టడంలో పాల్గొన్నారు. 'కమ్ సెప్టెంబర్' అనే సినిమానెపుడో చూశాను. నిత్యయవన దీపికా చిత్రం. సెప్టెంబర్ నెల అంత శోభాయమానమైంది. 1962 సం॥ము సెప్టెంబర్ 1న ఆయనకో మలుపు. ఏదో పాతప్రింటింగు ప్రెస్సును వాసిరెడ్డి సీతాదేవితో కలిసి ప్రారంభించారు. అదే పెద్దయై ప్రగతీ ఆర్టు ప్రింటర్స్‌గా ప్రపంచం మెచ్చే ప్రెస్సయింది. ఎన్నో విదేశాలవారు కూడా ఈ ప్రెస్‌లో ప్రింటింగు పనులు, సావనీర్లు ప్రింటు చేసుకుంటూ ఉంటారు. ఆయన తనయులు, మనుమలు సుశిక్షితులై దినదిన ప్రగతిమార్గాన ప్రెస్‌ను నడిపించడం చరిత్రయెరుగని నూతన విచిత్రం. రోజురోజుకూ పెరుగుతున్న ప్రింటింగు విధానం ప్రగతి ఆర్టు ప్రింటర్స్‌లో ఉన్నది. మనిషి ప్రమేయం లేని 'రోబో'లా ఆధునిక యంత్రాలు సంతరించుకున్న ప్రెస్. ప్రెస్‌లోనే ఫ్రెష్‌గా కనిపించే హనుమంతరావు దీర్ఘకాలంగా ఆయురారోగ్యవంతునిగా, ఐశ్వర్యవంతునిగా పదిమందికి ఉపకరించే ఉపకారవేత్తగా జీవించాలని 'ప్రముఖాంధ్ర' కోరిక. నా దైవం ఏడుకొండలవానికి ప్రార్థన. ●